స్పీకర్ అయ్యన్నను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు

విశాలాంధ్ర - అనందపురం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ల సమా వేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడును, జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు ను మర్యాద పూర్వకంగా కలసి సంఘ సమస్యలు తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం పిఏసిఎస్

చైర్మన్లు గండ్రెడ్డి సోంబాబు, రౌతు. నాగరాజు, మొకర అప్పల నాయుడు, బర్నాల సత్య శ్రీనివాస్, పాల్గొన్నారు.

దేశంలో స్వేచ్ఛ, శాంతిపై మతతత్వ శక్తుల దాడి

ఇస్కాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : భారతదేశంలో మత సామరస్యం, భారత రాజ్యాంగానికి ముప్పు ఒక ప్రక్కన మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్వేచ్ఛ, శాంతి , సామరస్యాన్ని కోరుకునే శక్తులు మానవత్వం పట్ల తమనిబద్ధతనుపునరుద్ధరించుకోవడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనపల నర్సింహులు ప్రజలకు పిలుపునిచ్చారు. 156వ గాంధీజయంతి సందర్భంగా విశాఖపట్నం జివి యంసి గాంధీ విగ్రహానికి పువ్వుల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి ఇస్కఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె సత్యాంజనేయ అధ్యక్షతన జరిగిన సమావేశం నర్సింహులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గాంధీ పుట్టినరోజున అంతర్జాతీయ అహింస దినోత్సవం జరుపుకోవాడం అయన తీసుకున్న మార్గం అనేక దేశాలలో ఉద్యమాలు వియం సాదించాయి అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి స్ఫూర్తిదాయక స్వరం అయిన గాంధీని స్మరించుకోవడం, భారతదేశఆర్థికసార్వభౌమత్వాన్ని , జాతీయ గౌరవాన్ని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ప్రతిరోజూఅవమానిస్తున్నప్పుడు మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదం యొక్క దురాక్రమణకు దారుణంగా లొంగిపోతున్నప్పుడు.ద్వేషంతో నిండిన హిందుత్వ అనే విషపూరిత ఉగ్రవాదం ద్వారా హత్య చేయబడిన మత సామరస్యం కోసం అవిశ్రాంతంగా పోరాడిన గాంధీని స్మరించుకోవడం కాపాడు కోవడం మన అందిరి కర్తవ్యం అని అన్నారు. ఇస్కఫ్ జాతీయ సమితి సభ్యులు జెవి ప్రభాకర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సత్యం, శాంతి, సామరస్యం కోసం! సామ్రాజ్యవాదం, జాత్యహంకారం, ఫాసిజం మరియు కార్పొరేట్ దోపిడీతో అణచివేయ బడుతుంది అన్నారు. దేశంలో మతోన్మాదుల హింసకాండ పెరిగి పోతుంది అని స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేని తెల్లదొర్లకు అనుకోలంగా పనిచేసిన ఆర్ యస్ యస్ 100ఏళ్ళు పేరుతొ తపాలబిళ్ళ, స్టాప్ విడుదల చేయుడం రాజ్యాంగానికి అవమానంఅని అన్నారు. నరేంద్ర మోడీ భారత ప్రధానమంత్రి గా కాకుండా ఆర్ యస్ యస్ కార్యకర్తగా ప్రవర్తించడం సిగ్గు చేటున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ జిల్లా నాయుకులు మదుమతి, రామప్రభు, మధు, అప్పన్న, లక్ష్మణరావు తో పాటు ఇస్కఫ్ సభ్యులు పాల్గొన్నారు.

కరుడుకట్టిన బవేరియా గ్యాంగ్ అరెస్ట్

స్నాచింగ్ గ్యాంగ్‌ను పట్టుకున్న విశాఖ పోలీసులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో వరుస స్నాచింగ్ ఘటన కేసులో కరుడుగట్టిన బవేరియా గ్యాంగ్ సభ్యుడు అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు. నిందితుడు ధర్మేంద్ర కుమార్ ద్వారా 9 స్నాచింగ్ కేసులు రెండు బైక్ దొంగతనాలు కేసులు చేదించిన వెస్ట్ క్రైమ్ పోలీసులు. విశాఖలో చైన్ స్నాచింగ్లతో కలకలం సృష్టించిన దొంగల్లో ఒకరిని అరెస్టు చేశారు. యూపీకి చెందిన ధర్మేంద్ర సెప్టెంబర్ 15న ప్లాన్ వేసుకొని తన గ్యాంగ్ తో 17న విశాఖ వచ్చాడు. వెంటనే 2 బైక్లు చోరీ చేసి వాటితో సిటీలో 7 చోట్ల గొలుసు దొంగతనాలకు పాల్పడ్డాడు. రాత్రికి రాత్రే ట్రైన్లో వెళ్లిపోయారు. వీరంతా బవేరియా గ్యాంగ్ కు చెందిన వారు. వీరి అరెస్ట్ సినీ ఫక్కీలో జరిగింది' అని క్రైమ్ డిసిపి లతా మాధురి మీడియాకు తెలియజేశారు. ప్రధాన నిందితుడు ధర్మేంద్ర కుమార్ అలియాస్ కుమార్ (వయసు: 34 సంవత్సరాలు) జన్మస్థలం అల్లాద్దీన్పూర్ గ్రామం, జింజవా పి యస్, షామ్లీ జిల్లా, ఉత్తర ప్రదేశ్ కాగా, 6వ తరగతి వరకు చదువుకున్న ధర్మేంద్ర కుమార్‌పై దేశవ్యాప్తంగా 24 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. సెక్షన్లు: %భ్రాజ% 147, 148, 149, 307, 392, 353, 379, 394, 411, 483, 201, 34 మరియు %ఖా% గ్యాంగ్‌స్టర్స్ %ఁ% యాంటీ-సోషల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్, 1986. జమ్ము %ఁ% కాశ్మీర్ లో 9 కేసులు ఢిల్లీ లో 1 కేసు, ఉత్తర ప్రదేశ్ లో 11 కేసులు , ఒడిశా లో 3 కేసులు, మొత్తం 24 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. విశాఖపట్నం సిటీ పోలీస్ ఆపరేషన్ లో భాగంగా వెస్ట్ ఇన్స్పెక్టర్ మీసాల చంద్ర మౌళి, కంచరపాలెం సబ్ ఇన్స్పెక్టర్ షైక్ అబ్దుల్ మారూఫ్ , వారి టీమ్తె లివిగా మా టీం సభ్యులు ట్రాప్ వేసి వాడి తో ఫోన్ లో స్నేహం చేసినట్టుగా నటించి గ్యాంగ్‌లో సభ్యుడిని అరెస్ట్ చేశారు. వ్యూహాత్మకంగా విశాఖపట్నానికి రప్పించి కట్టుదిట్టంగా పట్టుకున్నారు. వైజాగ్ పోలీసుల ధైర్యం చాకచక్యం, అత్యంత తెలివితేటలు తో ఈ ఆపరేషన్‌లో గ్యాంగ్ సభ్యుడిని పట్టుకున్నారు, మిగతా గ్యాంగ్ సభ్యుల సమాచారం కూడా సేకరించి త్వరలో పట్టుకోవానికి వారి వద్ద నుండి మిగతా ప్రాపర్టీ ని రికవరీ చేయడానికి పూర్తి ప్రణాళికా సిద్ధం చేసుకున్నాము, వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు.

బంగారు ఆభరణాలు ధరించే మహిళలు అప్రమత్తంగా ఉండాలి....

విలువైన ఆభరణాలు విలువైన వస్తువులు మహిళలు మెడలో ధరించుకొని వేలుచున్నప్పుడు చున్నీ కానీ సారి పళ్ళు గాని ఆ వస్తువులు కనిపించకుండా కప్పుకుని భద్రంగా వెళ్లవలెను. పరిచయం లేని వ్యక్తులు అనుమానస్పద వ్యక్తులు పోలీసులను అని చెప్పి నమ్మించే వ్యక్తులు, ఎవరైనా వస్తువులు తీసి భద్రపరిచి ఇస్తామని చెప్పినట్లయితే అటువంటివారిని నమ్మరాదు. పరిచయం లేని వ్యక్తులను ఇంట్లోకి రానివ్వరాదు, ఎవరైనా బంగారం మెరుగు పెడతాము డెలివరీ బాయ్స్ గాని, ప్యాకేజ్ బాయ్స్ కానీ వచ్చినట్లయితే వారి ఐడెంటిటీ చూసి వారిని బయటనే ఉంచవలెను, వారిని లోనికి రానివ్వరాదు. మీ యొక్క వస్తువులు భద్రపరచు కోవడం మీ యొక్క వస్తువులను బద్రపర్చుకోవడం ముఖ్యంగా మీ యొక్క కర్తవ్యం, దానిని ముందుగా బద్రపర్చుకోవాలని పోలిసు వారి విజ్ఞప్తి. లేనిచొ ఇలాంటి రాత్రి పూట దొంగతనాలు జరిగే అవకాశం వుంటుంది. ఎవరైనా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నా, లేదా ఏదైనా అనుమానాస్పద సంఘటనలు గమనించినా, వెంటనే పోలీస్ వారి సమాచార కేంద్రం 112 కి కాల్ చేయండి. మీరు కాల్ చేసిన వెంటనే, మా పోలీస్ సిబ్బంది తక్షణమే మీ వద్దకు చేరుకుని, మీను ప్రమాదం నుంచి రక్షించే అవకాశం ఉంటుంది. విశాఖపట్నంలోని ప్రతి పౌరుడు ఈ సేవను తప్పక వినియోగించుకోవాలని పోలీసులు కోరారు.

వెంకటాద్రిపై చాతుర్మాస్య దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా భక్తుల నుండి పూజలు అందు కుంటున్న పెందుర్తి వెంకటాద్రిపై చాతుర్మాస్య దీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. వెంకటాద్రి క్షేత్రంలో ఈరోజు నుండి 16 రోజులు చాతుర్మాస్య దీక్షలు జరుగుతాయని ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు తెలియజేశారు. ఈ దీక్షలో భాగంగా ప్రతిరోజు సుందరకాండ హావనం, శ్రీనివాస కల్యాణం వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. తొలిరోజు శ్రీనివాసునికి అభిషేకం జరిపించారు. అలాగే పలువురు భక్తులు స్వామివారికి తులాభారం మొక్కు సమర్పించారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం

విశాలాంధ్ర - అనందపురం : విద్యా సంవత్సరం 2024 -25 బ్యాచ్ 29 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయిగా 29 మంది ఉత్తీర్ణత సాధించారు. వారందరికీ గురు వారం ఒరిజినల్ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు దాడిశెట్టి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు విద్యార్థులు కలిసి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెల్లంకి ఎంపీటీసీ పిన్నింటి అప్పలనాయుడు, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు చేసి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

అండమాన్ చూద్దాం రండి

పుస్తకాన్ని ఆవిష్కరించిన పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజ్ఞశ్రీ డా.బండి సత్యనారాయణ రచించిన " అండమాన్ చూద్దాం రండి" (యాత్రా కథనం) పుస్తకాన్ని పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సెమినార్ హాల్, హిందీ విభాగం ఆంధ్ర విశ్వవిద్యాలయం లో గౌరవ రాజ్యసభ పూర్వ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. రచయిత మేడా మస్తాన్ రెడ్డి స్వాగతోపన్యాసము చేస్తూ , అతిథిలకు ఆహ్వానం పలికి, సభను నడిపించారు. మధ్య మధ్యలో తను పనిచేసి ఉన్న అండమాన్ అనుభవాలను వివరించారు.యమ్ శశిరాణి పాడిన దేశభక్తి గీతం "జయ జయ ప్రియ భారత" తో సభ ప్రారంభమైంది. ముఖ్య అతిథి పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్రసంగిస్తూ తను 1996 లో పోర్టు బ్లెయిర్ వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. కవి అయిన బండి సత్యనారాయణ యాత్రా కథనం వ్రాయడం విశేషమన్నారు. అనుభవం కన్న అనుభూతి గొప్పదన్నారు. యాత్రా కథన రచనలు వల్ల ప్రయోజనాలు తెలియజేశారు. మంచి పుస్తకంను అందించిన బండి సత్యనారాయణ ను అభినందించారు. కేంద్ర సాహిత్య అకాడమీ బాల పురస్కార గ్రహీత (పార్వతీపురం) నారంశెట్టి ఉమామహేశ్వరరావు పుస్తక పరామర్శ చేస్తూ , పుస్తకం నోరు తెరవని ఉపన్యాసకుడని, పుస్తకాలు నేస్తాలని అభివర్ణించారు. ఈ పుస్తకం చదివిన తరువాత అండమాన్ వెళ్ళాలని ఆరాటం కలుగుతుందన్నారు. మానవతా దృక్పథంతో కూడిన కొన్ని వాక్యాలును బండి ఇందులో రాసారని కొన్ని వినిపించారని కొనియాడారు. రచయిత బండి సత్యనారాయణ స్పందిస్తూ, ఈ పుస్తక రచనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అందించిన ప్రోత్సాహాన్ని ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో ఇంకా మార్టూరు శ్రీనివాసరావు, ఉప్పల అప్పలరాజు,.డా.కె.వి.యస్. హనుమంతరావు,సిహెచ్ చిన సూర్యనారాయణ, మరడాన సుబ్బారావు, స్వర్ణ శైలజ,వి.యల్.వి.ప్రసాద్,శీరేల సన్యాసిరావు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించాం : శ్యాంబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : వర్షాలు, తీవ్రగాలుల ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించామని ఏపీఈపీడీసీఎల్ విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి. శ్యాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నం లో గురువారం ఉదయం కురిసిన వర్షానికి తోడుగా వీచిన తీవ్రగాలులకు విశాఖ నగర పరిధిలోని మూడు డివిజన్ల లో చాలా చోట్ల విద్యుత్ లైన్లపై భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగిపడిన కారణంగా విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లందని తెలిపారు. శుక్రవారం కూడా విశాఖ జిల్లాలో చెట్లు తొలగించి విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. నగర శివారు ప్రాంతాలైన మధురవాడ భీమిలి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. విశాఖపట్నం సర్కిల్ పరిధిలో 33 కెవి ఫీడర్లు 95 ఉండగా వాటిలో 39 దెబ్బతిన్నాయని, 11 కెవి ఫీడర్లు 574 ఉండగా వాటిలో 120 దెబ్బతిన్నాయని, అదేవిధంగా 33 కెవి, 11 కెవి విద్యుత్ స్తంభాలపై చెట్ల కొమ్మలు విరిగిపడిన కారణంగా 65 స్తంభాలు పడిపోగా వాటన్నిటిని యుద్ధప్రాతిపదికన పునరుద్దరించామని ఎస్ఈ పేర్కొన్నారు. వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని, పరికరాలను అందుబాటులో ఉంచుకొని, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, స్తంభాలపైన, లైన్లపైన పడిపోయిన చెట్లు/చెట్లకొమ్మల పట్ల, పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని శ్యాంబాబు సూచించారు. ప్రజల నుంచి సమాచారం తీసుకొనేందుకు కంట్రోలు రూములను 24/7 అందుబాటులో ఉంచామని, విద్యుత్ ప్రమాదాలు, అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు తెలియచేయాలని ఎస్ఈ శ్యాంబాబు విజ్ఞప్తి చేసారు.

మధురవాడ ఆర్టీసీ గ్యారేజ్‌కు సహాయకులు కావాలి

విశాలాంధ్ర - మధురవాడ : ఆర్టీసీ మధురవాడ డిపో గేరేజీలో మెకానిక్ సహాయకు లుగా తత్కాలిక ప్రతిపాదికన పని చేయుటకు ఐటిఐ చేసిన అభ్యర్థులు కావాలని ఆ డిపో డీయం. మధు సూధన రావు తెలిపారు. ఆస్తిగలవారు వెంటనే మధురవాడ డిపోలో సంప్రదించాలని ఆయప కోరారు.

ఘనంగా జమ్మి వేట ఉత్సవం

విశాలాంధ్ర - సింహాచలం : పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం విజయ దశమి పర్వదినం సందర్భంగా వర్షం కారణంగా కొండపైన ఆలయ ప్రాంగణంలో నిత్య కళ్యాణ మండపంలో శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి శమీపూజా (జమ్మివేట) మహోత్సవం వైభవంగా జరిగింది. ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వర రావు పర్యవేక్షణలో శమీ దళాలతో అర్చక పెద్దలు వరాహ నారసింహుడ్ని అర్చించారు. సింహాచలేశుడు శ్రీరాముడి అలంకారంలో భక్తకోటికి తన దివ్య దర్శన భాగ్యం కల్పించారు. రామావతారంలో స్వామి దర్శనం, చెడుపై మంచి విజయం కోసం జమ్మి చెట్టు ను పూజించి దాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే విజయం సాధిస్తారని నమ్మకం. పాండవుల వనవాస సమయంలో జమ్మిచెట్టుపై ఆయుధాలు దాచి వనవాసం పూర్తి చేసుకొని కౌరవులపై విజయం సాధించారు. శ్రీ రాములవారు సీత జాడ కోసం జమ్మిచెట్టుకు పూజలు చేసి సీతమ్మ జాడ ను తెలుసుకున్నారని అర్చక స్వాములు వివరించారు.

మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర - మల్కాపురం : భారత కమ్యూ నిస్టు పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని నిర్వ హించారు. శుక్రవారం గుడి వాడ అప్పన్న కాలనీలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానిక పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయ పూలమాల వేసి నివా ళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ హింస వద్దు శాంతి ముద్దు స్వతంత్ర పోరాట యోధులు మహాత్మా గాంధీ ఆశయ సాధనకు పోరాడుదాం అని మాట్లాడారు జయంతి ఉత్సవంలో పాల్గొన్న సీపీఐ నాయకులు పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు శేఖరు గాలి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కనకదుర్గ మహాలక్ష్మి అమ్మవారు మహోత్సవం

విశాలాంధ్ర - మల్కాపురం : 63వ వార్డు క్రాంతి నగర్‌లో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ మహాలక్ష్మి అమ్మవారు మహెూత్సవం స్థానిక మహిళా నాయకు రాలు తులసి ఆధ్వ ర్యంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్లా చిన్నా పూజా కమిటీ మెంబర్ తులసి టీం, వార్డు సెక్రటరీ గూడెల కృష్ణ, తెలుగు మహిళా ప్రెసిడెంట్ మంగ, టీడీపీ సీనియర్ కూటమి నాయకులు, భక్తులకు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 4 న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి. నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం 4వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ఆ ప్రకటన ద్వారా కోరారు.

9న వైఎస్.జగన్ ఉత్తరాంధ్ర పర్యటన

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం : మాజీ సీఎం , వైసీపీ అధ్యక్షుడు జగన్ ఈనెల 9న అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడాన్ని నిర సిస్తూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఆందోళనలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై, సూపర్ 6 హామీలపై వైసిపి ఇక క్షేత్రస్థాయిలో పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు కేడర్‌ను సన్నద్ధం చేసేందుకే జగన్ ప్రాంతాల వారీగా పర్యట నలకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల నియోజకవర్గాల సమన్వయ కర్తలతో సమావేశమయ్యారు. మరోసారి ఈ నెల 5న ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల ఇన్చార్జ్ లతో పార్టీ నాయకత్వం సమావేశం కానుంది. ఎన్నికల్లో ఉత్తరాంధ్ర నుంచి 2 ఎమ్మెల్యే, ఒక ఎంపీ మాత్రమే గెలిచి చేదు అనుభవాన్ని ఎదుర్కొంది. ఆ పరాజయాన్ని అధిగ మించే క్రమంలో పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం, రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడే వ్యూహంపై జగన్ ఏ విధంగా దిశానిర్దేశం చేస్తారనీ తెలుస్తుంది.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అప్పలరాజుకు సన్మానం

విశాలాంధ్ర - తగరపువలస : రాంపాల్ సింగ్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రెడ్డిపల్లి అప్పలరాజుకు ప్రధానో పాధ్యాయ, ఉపాధ్యాయ సిబ్బంది మరియు స్థానికులు సన్మానంచేశారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బాంద జిల్లాలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న డా.బి.ఆర్. అంబేద్కర్ జి.వి.యం.సి ఉన్నత పాఠశాల, చిట్టివలస తెలుగు ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజును ప్రధానోపాధ్యాయుడు వై.స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది మరియు స్థానికులుఒకటవ వార్డ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మద్దిల సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ యూత్ సెక్రటరీ దండి వెంకటేష్, తమ్మిన సూరిబాబు, కొప్పల కృష్ణ, దొంతల పైడిరాజు, జాకబ్ శివ తదితరులు సాలువా, బొకే తో సన్మానించారు. తాను పనిచేసిన పాఠశాలలందు అదే విధంగా తన స్వచ్ఛంద సంస్థ సాయి సంహిత ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఎంతోమందిని ఆదుకున్నారని అటువంటి వ్యక్తికి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు స్వామి తెలియజేశారు. ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఇటువంటి మంచి ఉపాధ్యాయుడు మన పాఠశాలకు రావడం గర్వకారణంగా ఉందని దండి వెంకటేష్ చెప్పారు. ఉపాధ్యాయులు అందరూ కూడా పాఠశాలను మంచి అభివృద్ధిలోకి తీసుకురావాలని తమ్మిన సూరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. జగదీష్, పి.సత్యలక్ష్మి, కే బలరాం, ఎన్.ప్రమీల, శ్రీదేవి, మహాలక్ష్మి, సూర్య మహేశ్వరరావు, విశ్వేశ్వరరావు, రెడ్డి రాంబాబు, రాజ్యలక్ష్మి, సునీత,మేరీ గోల్డ్, పీఈటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యతిరాజుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నాయుడుతోట హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు గురు వారం అంగరంగ వైభవంగా జరిగాయి. జీవిఎంసీ 94 వ వార్డు అప్పలనర్సింహ కాలనీలో గల వైసీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో వైసీపీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు శరగడం చిన అప్పలనాయుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లకోట సుబ్బారావు సహా వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు స్థానిక ప్రముఖులు యతిరాజుల నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ముందుగా దసరా వేడుకలు నిర్వహించి జీవిఎంసీ పారిశు ద్య సిబ్బందికి వస్త్రాలు పంపిణీ చేసారు. అలాగే స్థానికులకు అల్పాహారం ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం మహాత్మగాంధీ, మాజీ ప్రదాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురష్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ యతిరాజుల నాగేశ్వరరావు సమాజానికి అందించిన సేవలు వెలకట్టలేనివని, ప్రతీ సందర్భంలోను సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజాభాంధవుడిగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా వైసీపీ కార్యక్రమాలు నిర్వహించడంలో ఆయనకు ఆయనే సాటి అని ప్రశంసించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అదికారులు, స్థానికులకు క్రుతజ్ఞతలు తెలియచేసారు. వైసీపీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడంలో తనకు ఎంతో సంత్రుప్తి ఉంటుందని తెలిపారు. స్వర్గీయ వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ, అనంతరం జగన్ సారధ్యంలో పార్టీ కోసం అహర్నిశలు పాటుపడుతున్నట్లు తెలిపారు. 2029లో జగన్ ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా సాగుతామని యతిరాజుల నాగేశ్వరరావు ఈ సందర్భంగా స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు కంచిపాటి జగదీశ్, శంకర్, గోవింద్ పట్నాయక్, రామరాజు, బుజ్జి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

జాతిపితకు గణనివాళులు అర్పించిన జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు

విశాలాంధ్ర - భీమిలి : మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా భీమిలి జడ్పీటీసీ గాడు వెంకటప్పడు పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహంనకు పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జడ్పీటీసీ వెంకటప్పడు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఒక గొప్ప నాయకుడు రాజకీయవేత్త సామాజిక కార్యకర్త ఆయన గాంధీజీ సత్యం అహింసలను తన సిద్ధాంతాలుగా సత్యా గ్రహాన్ని సహాయనిరాకరణను తన ఆయుధాలుగా ఉపయోగించారు.గాంధీజీ న్యాయవాదిగా శిక్షణ పొందారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుత మార్గాల ద్వారా భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారు. సత్యాన్ని మరియు అహింసను ఆధారంగా చేసుకుని శాంతియుత నిరసనల ద్వారా తన లక్ష్యాలను సాధించారు. సత్యాన్నే దేవుడిగా, ప్రేమను దాని మార్గంగా నమ్మారు. హింసను ఆశ్రయించకుండా పోరాడటమే ఆయన ప్రధాన సిద్ధాంతంగా భావించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన నాయకుడు కాబట్టి జాతిపితగా పిలవబడతారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గాడు వెంకటప్పడు,భీమిలి ఎంపీడీఓ నరసింహారావు, ఏఓ నగేష్, ఏబీఎపి జాతీయ కార్యదర్శి గాడు తాతినాయుడు పాల్గొన్నారు.

విశాఖకు 7 రాష్ట్ర స్థాయి, 44 జిల్లా స్థాయి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు

జిల్లా కలెక్టర్. ఎం.ఎన్. హరేందిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతి నెల 3వ శనివారం ఒక ప్రధాన అంశంతో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో విశాఖ జిల్లాకు 7 రాష్ట్ర స్థాయి అవార్డులు, 44 జిల్లా స్థాయి అవార్డులు రావడం సంతోష దాయకమని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన మీడియా సమావేశంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర 2025 అవార్డులను కలెక్టర్ ప్రకటించారు.రాష్ట్రంలో 42 విభాగాలలో ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డులలో 7 మన జిల్లాకు రాగా జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షన్ కేటగిరి అవార్డ్ లభించిందని, సింహగిరి కాలనీ మహిళా సమస్యకు స్వచ్ఛ ఎస్ఎఫ్ఎస్ ,పెందుర్తి మండలం గోరపల్లికి స్వచ్ఛ గ్రామ సమాఖ్య గా నడుపూరు జడ్పీ పాఠశాలకు స్వచ్ఛ పాఠశాలగా ఎంవిపి కాలనీ రైతు బజార్ కు స్వచ్ఛ రైతు బజార్‌గా, లోటస్ వైర్లెస్ టెక్నాలజీ కి స్వచ్ఛ ఎం ఎస్ ఎం ఈ గా,తిరుమల నగర్ రెసిడెన్షియల్ కాలనీకి స్వచ్ఛ కాలనీ గా రాష్ట్ర స్థాయి అవార్డులు వచ్చా యన్నారు. 7 రాష్ట్ర స్థాయి అవార్డులను విశాఖ జిల్లా కైవసం చేసుకోవడం సంతోషమని అన్నారు. జిల్లా స్థాయిలో 44 జిల్లా అవార్డులను ప్రకటించారు.

జిల్లా స్థాయి అవార్డులు

స్వచ్ఛ గ్రామ పంచాయతీ లుగా పెదపాలెం, నగరపాలెం, తాటితూరు, గంభీరం,వేముల వలస.స్లం లెవెల్ ఫెడరేషన్ లో బాలాజీ రావుపేట బెస్ట్ శానిటేషన్ వర్కర్స్‌గా అప్పల పైడియ్య, అరుణ కుమారి, నూకల లక్ష్మీ, .పైడిరాజు, దేవుడు గ్రీన్ అంబాసిడర్స్‌గా చిన్న, వి.సత్యనారాయణ సూర్య నారాయణ, బి. మరిడయ్య పి.రాంబాబు, పలు కేటగిరీలు అవార్డులు సాధించిన వారిని ప్రత్యేకంగా అభినందనలు కలెక్టర్ తెలియజేశారు. ఈనెల ఆరో తారీఖున ఇన్చార్జి మంత్రివర్యులు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ అవార్డులు రావడానికి కారకులైన ప్రతి వారికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా, అభివృద్ధి లో నెంబర్. 1 స్థానికి తీసుకు వెళ్లడానికి కృషి చెయ్యాలని, దీనికి ప్రజల సహకారం కావాలన్నారు.

మహాత్మునికి భీమిలి ప్రింట్ మీడియా ఘన నివాళి

విశాలాంధ్ర - భీమిలి : శాంతి, సత్యం, అహింస ఆయుధాలుగా బ్రిటిష్ వారి నుండి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని భీమిలి ప్రింట్ మీడియా అధ్యక్షులు కె.ఆర్.ఎమ్ మోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం ద్వారా దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమం మరింత ఉధృతం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ ఉపాధ్యక్షులు లచ్చుబుగత గణపతి రావు, కార్యదర్శి సుత్తి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి ముద్దాడ అప్పల రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి రాజేటి బసవ కృష్ణమూర్తి, కోశాధికారి ఆరంగి రోజా, సీనియర్ పాత్రికేయులు డివి చలపతిరావు, ముసునూరి సూర్య శ్రీనివాస్, కె చిరంజీవిరావు, భాగం లక్ష్మి, వి. వినోద్, వి కరుణ పాల్గొన్నారు.

ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ మ్యాచ్ ఏర్పాట్లపై సమీక్ష

విశాఖలో అక్టోబర్ 9, 12,13,16, 26 తేదీల్లో మ్యాచులు

విశాలాంధ్ర - పీఎం పాలెం : విశాఖ వేదికగా మరో ప్రపంచ స్థాయి క్రికెట్ సంబరం మొదలుకానుంది. మహిళ ప్రపంచ క్రికెట్ కప్ పోటీలు విశాఖ వేదికగా పీఎం పాలెం ఏ సి ఏ - వి డి సి ఏ స్టేడియంలో జరగనున్నాయి. అక్టోబర్ 9, 12, 13, 16 , 26 తేదీల్లో వైజాగ్‌లో జరిగే ప్రపంచ కప్ 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ ఐసీసీ మహిళా ప్రపంచ కప్ కోసం ఏర్పాట్లను సమీక్షించడానికి , ఖరారు చేయడానికి శుక్రవారం సాయంత్రం కీలకమైన ప్రణాళిక , సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ జిల్లా పరిపాలన అధికారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ , జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ , నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి, డిసిపి 2 మేరీ ప్రశాంతి, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంటు, సి ఓ ఓ ఏ సి ఏ గిరీష్ డోంగ్రే లు పాల్గొని చర్చించారు. మ్యాచ్ వేదికలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా పై బలమైన బ్యాకప్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేడియం అంతటా సమగ్ర విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ మ్యాచ్ తో నగర ఇమేజ్‌ను పెంచడానికి జట్టు ప్రయాణ మార్గాల్లో సుందరీకరణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అక్టోబర్ 12న జరిగే మ్యాచ్ ఇండియా %ద% ఆస్ట్రేలియా మ్యాచ్‌కు ఐసీసీ, బీసీసీఐ అధికారులు హాజరుకానున్నారని తెలియజేశారు. అత్యవసర వైద్య సహాయం కోసం అపోలో హాస్పిటల్స్ మూడు అంబులెన్స్‌లను అందించనున్నాయనీ, వేదిక వద్ద ప్రేక్షకులకు ఉచిత తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బి గ్రౌండ్, వీ కన్వెన్షన్ , సాంకేతిక కళాశాలలో పార్కింగ్ స్థలాలను కేటాయించారు. బుక్ మై షో ద్వారా టిక్కెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. భారతదేశం ఆస్ట్రేలియాకు రూ.150, మిగిలిన మ్యాచ్‌లకు 100గా ధరలు నిర్ణయించబడ్డాయన్నారు. బాక్స్ ఆఫీస్, గేట్ 17 వద్ద ఉన్న ఐదు కౌంటర్ల ద్వారా ఆఫ్‌లైన్ టిక్కెట్ల అమ్మకాలు చేపడతామన్నారు. జిల్లా పరిపాలన చట్ట అమలు సంస్థలతో కలిసి భద్రతా చర్యలను సమన్వయం చేయడానికి ఏ సి ఏ అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేశారు. ఈవెంట్ నిర్వహణకు ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తాయని, అభిమానులు పాల్గొనేవారికి అమలు చేసేవారికి ప్రపంచ స్థాయి భద్రత, సౌలభ్యం ఆతిథ్యాన్ని నిర్ధారిస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. టికెట్ బాక్స్ ఆఫీసుల వద్ద పటిష్ట భద్రత , పార్కింగ్ క్యూఆర్ కోడ్‌లను ప్రవేశపెట్టడం జరుగుతుందని సిపి తెలియజేశారు. భద్రతను నిర్ధారించడానికి పార్కింగ్ ప్రాంతాలలో సీసీటీవీ ద్వారా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని సందర్శక బృందాల భద్రత కోసం మహిళా పోలీసు అధికారులను నియమించడం జరుగుతుందని సిపి వెల్లడించారు.

కాలువల వ్యర్థాలు బీచ్‌లో కలవకుండా పటిష్ట చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం అక్టోబర్ 3బీ కాలువలలోని వ్యర్థాలు బీచ్ లో కలవకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదే శించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ 8 వార్డుల్లోని సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్ ప్లాంట్ ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు వివివి సత్యనారాయణ రాజుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ కాలువలలోని వ్యర్థాలు బీచ్ లో కలవకుండా వెంటనే తగు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి చోట కాలువలలోని వ్యర్థాలు నేరుగా బీచ్ లో కలుస్తున్నాయని, కాలువలకు స్క్రీనింగ్ ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆరా తీస్తూ ఇంజనీరింగ్ అధికారులపై కమిషనరు అసహనం వ్యక్తం చేశారు. సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్ ను ఆనుకుని వెళ్తున్న ప్రధాన కాలువ లో మురుగునీరు పంప్ హౌస్ లోనికి

రాకుండా నేరుగా కాలువలోని వ్యర్థాలుతో కలసి బీచ్ లో కలుస్తుండడం గమనించి సహాయక ఇంజనీరు శ్రీనివాసరావు పై కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగర్ నగర్ ప్రధాన కాలువ వద్ద వెంటనే స్క్రీన్లను ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాలని వాటర్ సప్లై ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజును ఆదేశించారు. బీచ్‌లో కలుస్తున్న 24 కాలువలను ఇంజనీరింగ్ అధికారులందరూ వెంటనే పరిశీలించాలని, అన్ని కాలువలను అప్పు ఘర్ ఎస్.టి.పికి అను సంధానం చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. గుర్తించిన కాలువలలో డీసిల్టేషన్ చేయుట, స్క్రీన్లు ఏర్పాటు చేయుట, అవసరమగు పైప్ లైన్లు వేయుటకు ప్రణాళికాయుతంగా వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రధాన కాలువలల ద్వారా పారుతున్న మురుగు నీరు మాత్రమే బీచ్ లో పోయే విధంగా చూడాలని, వ్యర్థాలు బీచ్ లో కలవకుండా స్క్రీనింగ్లు కాలువలల వద్ద ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర ప్రజలు కాలువలలో వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన కల్పించా లని అధికారులకు సూచించారు. సాగర్ నగర్ సీవరేజ్ పంపు హౌస్ ప్లాంట్ పనితీరును స్వయంగా పరిశీలించి మురుగు నీరు పంపు హౌస్ లోనికి వెళ్ళే అవకాశం ఉన్నప్పటికీ సరిగా పంపు జరిగే చర్యలు నిరంతరం చేపట్టాలని సహాయక ఇంజనీర్ శ్రీనివాసరావుకు కమిషనర్ ఆదేశించారు. విధులపట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, ఏఎంఓహెచ్ డాక్టర్ రవి కుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఏడుకొండలు, సుధాకర్, సహాయక ఇంజనీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే గంటా

విశాలాంధ్ర - భీమిలి : అధికారంలో ఉన్న ఐదేళ్లు అభివృద్ధి జాడ లేకుండా ఆంధ్రప్రదేశ్ ను అధమ స్థానానికి దిగజార్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికారం కోల్పోయిన తర్వాత కూడా రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతూ సైకో యిజాన్ని ప్రదర్శిస్తోందని. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 15 నెలల్లో రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధివరంగా అగ్రస్థానంలో నిలవడాన్ని జీర్ణించుకోలేక ప్రతిష్టాకరమైన ప్రాజెక్టులను అడ్డుకునే కుట్రలు చేస్తోంది. పెట్టుబడుల ఆకర్షణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటనకు వెళ్లినప్పుడు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టవద్దంటూ మురళీకృష్ణ అనే వ్యక్తి ద్వారా సింగపూర్ ప్రభుత్వానికి ఈ మెయిల్స్ పంపారని విశాఖలో టీసీఎస్ సంస్థకు ఎకరా 99 పైసలకే ఇచ్చారని వైసీపీ బినామీలతో హై కోర్టులో కేసు వేయించి.. న్యాయమూర్తి తో మొట్టికాయలు తిన్నారు. టీసీఎస్ భవనాలు పూర్తయ్యాయి. త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు .. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి వల్ల విశాఖకు వచ్చిన ఆసియాలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ కు ఇప్పుడు మోకాళ్లు అడ్డుపెట్టే ప్రయత్నాలు మొదలు పెట్టారు. వైసీపీ అధికారంలో ఉండగా కీలక పదవిలో ఉన్న ఐ.ఎ.ఎస్. ఒకరు ఆనందపురం, భీమిలి,

పద్మనాభం, పెందుర్తి పరిసర ప్రాంతాల్లో 300 ఎకరాలకు పైగా డి.పట్టా భూములకు అడ్వాన్సులు ఇచ్చి భారీ కుంభకోణానికి తెర తీశారు. రైతుల నుంచి 200 ఎకరాల భూసేకరణ పూర్తి కావచ్చిన సమయంలో సదరు ఐ.ఎ.ఎస్. కు బినామీగా ఉన్న వ్యక్తి రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేశారు. ఇందులో మరణించిన రైతు పేరు కూడా చేర్చడంతో వారి కుట్ర బహిర్గతమైంది. ప్రభుత్వ మార్కెట్ రేటు ఎకరానికి రూ. 17 లక్షలు ఉన్నప్పటికీ, రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఆ ధరను రూ.20 లక్షలకు పెంచారు. ఈ మొత్తానికి రెండున్నర రెట్లు అంటే ఎకరానికి రూ. 50 లక్షలు పరిహారంగా అందిస్తాం. రైతులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు.. ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్ లో షాపులు, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని ఇవ్వడానికి కూడా ముఖ్యమంత్రి అంగీకరించారు. రూ. 55 వేల కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన గూగుల్ డేటా సెంటర్ తో విశాఖపట్నం ఐటీ ముఖచిత్రమే మారిపోతుంది. హైదరాబాద్ లోని మాదాపూర్ లాగా తర్లువాడ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి. వైసీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని అవాంతరాలు సృష్టించినా.. ప్రజల ఆశీర్వాదంతో గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కావడం ఖాయం. టీసీఎస్.. కాగ్నిజెంట్.. అదానీ డేటా సెంటర్.. సత్వా.. సిఫీ.. యాక్సెంచర్.. వంటి దిగ్గజ సంస్థలు ఇప్పటికే విశాఖలో కార్య కలాపాల కోసం రంగం సిద్ధం చేసుకున్నాయి. ఐటీ సంస్థలకు విశాఖ గమ్యస్థానం కాబోతోంది. పరిపాలన రాజధాని పేరుతో అయిదేళ్లు కబుర్లతో కాలక్షేపం చేసిన జగన్మోహన్ రెడ్డి రుషికొండపై ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ ను కూలగొట్టి.. రూ. 450 కోట్ల ప్రజా ధనంతో ప్యాలెస్ కట్టడం తప్ప విశాఖకు ఏ ప్రాజెక్టును తేలేదు. విశాఖ అభివృద్ధికి అడుగడుగునా అడ్డు తగులుతున్న జగన్మోహన్ రెడ్డికి విశాఖలో అడుగు పెట్టే అర్హత లేదు. అభివృద్ధికి చంద్రబాబు నాయుడు గారు బ్రాండ్ అంబాసిడర్ కాగా.. అరాచకాలకు, కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని మరోసారి నిరూపితమైందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు.

విద్య గురించి ఊరు, వాడలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్న తాటితూరు ఎస్ఎంసి సభ్యులు

విశాలాంధ్ర - భీమిలి : దసరా సెలవులు రాగానే పిల్లలు ఉపాధ్యాయులు, పెద్దలందరూ కూడా క్యాంపుకు వెళుతూ ఉంటారు కానీ తాటితూరు ఉన్నత పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బుదుమూరు సోమేశ్వరరావు వారి బృందం దసరా సెలవుల్లో పాఠశాలలో చదువుతున్నటువంటి 253 మంది లో 248 మంది ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే పథకాలు గురించి, చదువు యొక్క విలువ గురించి రోజు బడికి పంపించాలని అలాగే పాఠశాలల్లో ఏమి చదివారు, ఏం చెప్పారు అన్నటువంటి విషయాలను ఇంటి దగ్గర ఉండి తప్పనిసరిగా తెలుసుకోవాలని ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే క్లాస్ టీచరను గాని లేదా హెచ్ఎం గారిని సంప్రదించాలని, అలాగే పిల్లలు యొక్క ప్రవర్తన గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ టీచర్లను వాకప్ చేస్తూ ఉండాలని టీ నగర్ పాలెం, గొల్లలపాలెం, తాటితూరు కల్లాలు వేములవారి కల్లాలు, సామ్యవలస మరియు తాటితూరు గ్రామం లో ఉన్నటువంటి ఇల్లు అన్నిటికీ తిరగటం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు సమకూర్చి, పిల్లల్ని ప్రోత్సహిస్తుందన్న విషయాల గురించి తెలిపి పిల్లల హాజరు శాతాన్ని పెంచటానికి కృషి చేస్తున్న ఎస్ఎంసి సభ్యులను సర్పంచ్ సిరుగుడి సంతోషి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూడా అభినందించారు.

బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై "గో సేవ్ టుడే" ప్రచారాన్ని ప్రకటించిన సామ్సంగ్

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు రూ.21000 వరకు ఆదాను అందించే బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్లపై "గో సేవ్ టుడే" ప్రచారాన్ని ఈరోజు ప్రకటించింది. జీఎస్టీ రేటు తగ్గింపులు, మెరుగైన వారంటీ ప్రయోజనాలు, మరియు ఇంధన ఆదా అనే మూడు స్తంభాలపై నిర్మించబడిన "గో సేవ్ టుడే" ప్రచారం, ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు సాటిలేని విలువను అందిస్తుంది. "గో సేవ్ టుడే" ప్రచారంలో భాగంగా, కస్టమర్‌లు ప్రీమియం బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ల కొనుగోలుపై ప్రత్యేకమైన 5-5-50 ఆఫర్‌ను పొందుతారు సెప్టెంబర్ 22 మరియు నవంబర్ 10, 2025 మధ్య 50 రోజుల వ్యవధిలో కొనుగోలు చేస్తే, ఇప్పటికే ఉన్న 5 సంవత్సరాల సమగ్ర వారంటీకి అదనంగా 5 నెలల అదనపు సమగ్ర వారంటీ లభిస్తుంది. బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ కస్టమర్‌లు రూ.3 800 వరకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం, రూ.1500 విలువైన ఉచిత ఇన్‌స్టాలేషన్, మరియు రూ. 4000 వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌ను కూడా పొందుతారు, ఇది ఈ పండుగ సీజన్‌లో కుటుంబాలు స్మార్టర్, మరింత ఇంధన-సమర్థవంతమైన బెస్పోక్ ఏఐఏసిలను ఇంటికి తీసుకురావడానికి సరైన సమయంగా నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

గడ్డి మందు తాగి ఇద్దరు వ్యక్తులు మృతి

విశాలాంధ్ర - ఆనందపురం : గడ్డి మందు తాగి ఆనందపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మండలంలో గిడిజాల గ్రామానికి చెందిన కోరాడ సంతోష్ (36). ఆయన భార్య, పిల్లలతో నివసించేవాడు. సంతోష్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 15 సంవత్సరాల వివాహ జీవితంలో మద్యం అలవాటు ఉంది. ఈ మేరకు అక్టోబర్ 1వ తేదీ మధ్యాహ్నం సంతోష్ గడ్డి మందును మద్యం బాటిల్‌లో కలిపి తాగాడు. అనుమానం వచ్చిన భార్య వెంటనే దగ్గరలో హాస్పిటల్ కి తరలించారు పొందుతూ మరణించాడు సంతోష్ భార్య కోరాడ అచ్చియమ్మ ఫిర్యాదు మేరకు, సీఐ వాసునాయుడు కేసు నమోదు చేసి, దర్యాప్తు కోసం ఎస్సై జి సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో, కుసులవాడ గ్రామానికి చెందిన లండ వెంకట్రావు (50) కూడా మద్యానికి బానిసై, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లండ వరం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వ శాంతి ప్రధాత మహాత్మా గాంధీ

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : ప్రపంచదేశాలకు శాంతిని, అహింసను పరిచయం చేసిన గొప్ప దార్శనికుడు మన జాతిపిత మహాత్మా గాంధీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. మహాత్మా గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని భీమిలి జోన్ 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. భీమిలి బీచ్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధానభూమిక పోషించిన బాపూజీ గురించి నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉన్నతమైన ధనిక కుటుంబంలో పుట్టి పెరిగిన గాంధీ విదేశాల్లో బారిష్టర్ పూర్తి చేసుకొని హుందాగా జీవితాన్ని సాగించవలసిన సమయంలో దేశ పరిస్థితులు, రైలు ప్రయాణంలో గాంధీకి జరిగిన అవమానాలు స్వాతంత్ర్య ఉద్యమం వైపు దారి మళ్లించాయని అన్నారు. దేశ పౌరుల కోసం, దేశం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన గొప్ప సంఘ సేవకుడు, ఫ్రీడమ్ ఫైటర్ మహాత్మా గాంధీ అని అన్నారు. అహింసా వాదంతో దేశ పౌరులను చైతన్యం పరిచి బ్రిటిష్ సామ్రాజ్యానికి ముచ్చెమటలు పట్టించారని అన్నారు. శాంతియుతంగా బ్రిటిష్ వారిపై పోరాటం చేసి ప్రపంచ దేశాలకు శాంతి పోరాటం పరిచయం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడుగా మహాత్మా గాంధీ చరిత్ర పుటల్లో నిలిచిపోయారని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరవు నాగరాజు, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, కొక్కిరి అప్పన్న, బొడ్డు రమేష్, కందుల సుందర్ రావు, కర్రి శివ, సత్తరవు శివ, వాసుపల్లి వంశీ, సంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర - తగరపువలస : ప్రభుత్వం అమలు చేసిన "సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్" పథకం రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడుతుందని విశాఖ పట్నం జిల్లా వ్యవసాయ అధికారి కొత్తూరు అప్పల స్వామి తెలిపారు. దాకమర్రి సచివాలయం వద్ద జీఎస్టీ మేళాలో యంత్ర పరికరాలు ప్రదర్శన, ట్రాక్టర్ ర్యాలీ చేసి రైతులకు ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ 2.0 గురించి వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ ను అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో రైతులకు అవసరమయ్యే ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ పైన ఉన్న 12% జిఎస్టిను ప్రస్తుతం 5% మాత్రమే విధించడం జరుగుతుంది అని అప్పలస్వామి తెలిపారు. ఈ తగ్గింపు 22 సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వచ్చినది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి శివకోమలి మాట్లాడుతూ ట్రాక్టర్లు వ్యవసాయ పరికరాలపై పన్ను తగ్గించడం వలన చిన్న సన్నకారు రైతులకు బాగా ఉపయోగపడుతుందని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో మన్మధరావు, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్.వి.సునీల్, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి సురేష్, దాకమర్రి పశు వైద్యాధికారి కాంతి కిరణ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది కృపమని సర్పంచ్ పైడప్పుడు నగేష్ ,ప్రజా ప్రతి నిధులు ప్రకాష్, నాని, కొంకి సూరిబాబు, అప్పలరాజు పద్మనాభం అప్పలనాయుడు వల్లయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. అంత కాకుండా ఈరోజు మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా జీఎస్టీ- 2.0 మేళా నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించిన జీవీఎంసీ యంత్రాంగం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖలో గురువారం వర్షాలు కారణంగా వీచిన ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన జీవీఎంసీ యంత్రాంగం తొలగింపులు చేపట్టి ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా నిరంతర చర్యలను జీవీఎంసీ చేపట్టిందని, నగర పరిధిలో గురువారం వీచిన ఈదురు గాలులకు 168 చెట్లు నేలకొరి గాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. పాక్షికంగా ,పూర్తిగా నేలకొరిగిన చెట్లను తొలగించి తరలించేందుకు జీవీఎంసీ 8 ప్రత్యేక బృందాలను, 17 జేసిబిల సహాయంతో యుద్ధ ప్రాతిపదికన చెట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టి 145 చెట్లను పూర్తిస్థాయిలో తొలగించి నగర ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, చెట్లను వ్యర్థాలను తొలగించి తరలించామని తెలిపారు. మిగిలిన 23 చెట్లను తొలగించే పనులు జరుగుచున్నాయని తెలిపారు. అలాగే ఈ ఈదురు గాలులకు నగరంలో 9 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని వాటిని వెంటనే పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టి విద్యుత్తుకు అంతరాయం కలుగకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం, మెకానికల్ విభాగం, హార్టికల్చర్ విభాగం సంయుక్త భాగస్వామ్యంతో జోనల్ కమిషనర్ల ప్రత్యేక కార్యాచరణతో చెట్లు తొలగింపు కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 04 వినతులు

జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 04 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 04 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించామన్నారు. పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫారం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.